

కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

తాళ్ళపాక అన్నమయ్య పాటలు




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్చైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్చైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120003844

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అన్నమయ్య పద సౌరభం




స్వరకర్త: నేదునూరి కృష్ణమూర్తి

తాళ్ళపాక అన్నమయ్య పాటలు

స్వరరచన
సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి
విజిటింగ్ ప్రొఫెసర్, సంగీత శాఖ
ఆంధ్ర విశ్వవిద్యాలయము,
విశాఖపట్నం

ప్రచురణ
నాదసుధాతరంగిణి
పి–5, యూనివర్శిటీ క్వార్టర్స్,
శివాజీపాలెం, విశాఖపట్నం – 530 017.
ఫోను : 550650

నా సంగీత సౌరభానికి ఆధారమైన
పదకవితా కుసుమాలందించిన మహాభక్త శిరోమణి
శ్రీమాన్ అన్నమాచార్యుల వారికి
ఈ స్వర సంపుటి భక్తితో అంకితం.



This Book is published with the financial assistance given by

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

Under the Scheme

"AID TO PUBLISH RELEGIOUS BOOKS"

నా మాట

తిరుపతి సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్‌గా వున్న రోజుల్లో అంటే 1973 వ సంవత్సరములో శ్రీ వెంకటేశ్వరస్వామి దివ్య సంకల్పంతో నేను అన్నమయ్య పాటలకి స్వర రచన చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఆ కాలంలో తిరుపతి దేవ స్థానంలో ప్రధాన పదవులలో వున్న శ్రీ సి.అన్నారావు గారు, శ్రీ. పి.యస్. రాజగోపాలరాజు గారల ప్రోత్సాహం, అదే సమయంలో మిత్రులు శ్రీ కామి శెట్టి శ్రీనివాసులు శెట్టిగారు అన్నమయ్య అనుపమానమైన సారస్వతంలోని భావ సౌందర్యాలను నామనసులో ప్రవేశపెట్టి ఆ పాటల వైపు నన్ను ఆకర్షితుణ్ణి చేయడం కారణంగా అన్నమయ్య పాటల స్వర రచనా వ్యాసంగం విజయవంతంగా కొనసాగింది. అప్పుడు నేను స్వరపరచినవి కొన్ని, కీ ॥ శే ॥ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ గారు స్వర పరిచినవి కొన్ని, కలిపి దేవస్థానం వారు శ్రీనివాసుల శెట్టిగారి భావ వివరణతో 1976 సం ॥ లో ఒక పుస్తకం అచ్చు వేశారు. అది సంగీత పండిత, విద్యార్థి లోకాలను బాగా ఆకర్షించింది. ఆ పుస్తకంలోని నా స్వర రచనలను దేశంలోని ప్రఖ్యాత విద్వాంసులైన శ్రీమతి ఎం.ఎస్. సుబ్బలక్ష్మి మొదలైన వారందరూ తమ కచేరీలలోనూ కేసెట్ రికార్డులలోనూ పాడారు.

శ్రీ వెంపటి చిన సత్యం, శ్రీమతి శోభానాయుడు, శ్రీమతి ఉమా రామారావు, శ్రీమతి లక్ష్మీ విశ్వనాధన్ మొ ॥ ప్రముఖ నాట్యకళా కోవిదులు ఆ పాటలలో కొన్నింటికి నాట్య కళా రూపకల్పన చేసి దేశ విదేశాలలో ప్రదర్శించారు.

ఇదంతా ఆ శ్రీనివాసుని దివ్యానుగ్రహంగానూ, నా అదృష్టంగాను భావించి ఆ స్ఫూర్తితో మరిన్ని అన్నమయ్య పాటలను స్వరపరుస్తూ వచ్చాను. అలా స్వర పరచిన పాటల పాత కొత్తల కలయికతో ఈ పుస్తక ప్రచురణకు మిత్రుల ప్రోత్సాహంతో పూనుకున్నాను.

దేశ విదేశాలలోని ఎంతో మంది సంగీత ప్రియుల కోరిక మేరకు రూపు దిద్దుకుంటున్న ఈ పుస్తక ప్రచురణకు ఉదారంగా ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల తిరుపతి దేవస్థానముల ట్రస్ట్‌బోర్డు అధ్యక్షులు శ్రీ ఆకేపాటి చెంగల్ రెడ్డి గారికి, దేవస్థాన కార్య నిర్వాహకులు శ్రీ డి.వి.యల్.యన్. మూర్తి, ఐ.ఏ.యస్ గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలులు.

ఈ పుస్తకంపైన తమ అమూల్య అభిప్రాయములను ఆశీర్వాద పూర్వకముగా అందించిన పూజ్య గురుదేవులు, సంగీత కళానిధి డా॥ శ్రీ పాద పినాక పాణిగారి ప్రేమకి నేనెంతో ఋణపడి ఉన్నాను.

అలాగే పూజ్యులు, గురుతుల్యులు సంగీత కళానిధి శ్రీ శెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ గారి అమూల్య సందేశానికి నా కృతజ్ఞతా పూర్వక వందనాలు.

ఈ పుస్తకాన్ని ఇలాగే తమిళ లిపితో కూడా ప్రచురించే సంకల్పం ఉంది. శ్రీనివాసుని ఆశీస్సులతో అది త్వరలో వెలుగు చూస్తుందని ఆశిస్తున్నాను.

ఈ పాటలకి స్వర రచన చేసే సమయంలో నాతో కూడా ఉండి నొటేషన్ వ్రాయడంలో సహకరించడమే కాకుండా వీటిని తన కచేరీలలోనూ, కేసెట్ రికార్డింగ్‌లోనూ పాడి ప్రచారం చేస్తూ అన్నమయ్య సారస్వత కళాసేవ భక్తి శ్రద్ధలతో చేస్తున్న చి॥ జి. బాలకృష్ణ ప్రసాద్‌కీ, వీటి ప్రూఫ్ దిద్దడంలో నాకు సహకరించిన వర్ధిష్ణు గాయని చి॥ సౌ॥ కె. సరస్వతీ విద్యార్థికి నా శుభాశీస్సులు.

ఈ గ్రంథ ప్రచురణ విషయంలో అత్యంత శ్రద్ధ చూపిన చిరకాల మిత్రులు టి.టి.డి. ఎడిటర్ శ్రీ కె. సుబ్బారావు గారికి, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డా॥ మేడసాని మోహన్, ఎం.ఎ. పి.హెచ్.డి. గారికి కూడా నా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.

ఈ పుస్తకాన్ని ఎంతో సుందరంగా తీర్చి దిద్ది ముద్రించిన మన్ మోహన్ ప్రింటర్స్, విశాఖపట్నం వారికి, ధన్యవాదాలు. చక్కని ముఖచిత్రాన్ని వేసి ఇచ్చిన వర్ధిష్ణు కళాకారుడు చి॥ రాధేశ్యామ్‌కి నా ఆశీస్సులు.

ఈ పుస్తకాన్ని మా స్వంత సంస్థయైన "నాద సుధా తరంగిణి" పక్షాన ప్రచురించగలగడం ఎంతో సంతోషాన్ని కలగ జేస్తోంది. నాకు సోదర తుల్యులూ కళాభిమానులూ అయిన శ్రీ రాయవరపు మృత్యుంజయ రావుగారూ, వారి సతీమణి శ్రీమతి సుభద్రాదేవి గారూ ఈ నా ప్రయత్నానికి దోహదం చేస్తూ నాద సుధా తరంగిణికి ఉచిత రీతిని ఆర్థిక సహకారం అందించడం వారి సౌహార్ద్రతని తెలియజేస్తున్నది. వారికీ వారి కుటుంబానికీ ఏడుకొండలవాడు సకల సంపదలూ కలగ జేయాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సంస్థ పక్షాన మున్ముందు కేసెట్లు విడుదల చేయడం, మరిన్ని పుస్తకాలు ప్రచురించడం మొ॥ కార్యక్రమాలు చేయాలన్న సంకల్పం ఉంది. వేంకటాచలపతి ఆశీస్సులతో సంగీత అభిమానుల ఆదరణతో ఇవన్నీ చేయగలననే నమ్ముతున్నాను.

భవదీయుడు

నేదునూరి కృష్ణమూర్తి

About the Author



Sangeetha Kalanidhi Sri Nedunuri Krishnamurthy.

Born on 10th October, 1927 at Kothapalli Village of East Godavari District, Andhra Pradesh, to Vijayalakshmi and Ramamurthy Pantulu. Sri Krishnamurthy popularly and familiarly known as 'NEDUNURI" in the music circles is a NADAYOGI.

Besides his global popularity as an eminent musician, he has also the fortunate privilege of propogating the Annamayya Sankeerthanas with his DHATHUKALPANA.

Out of Sixty Sankeerthanas he tuned so far, thirty are covered in this First Part, Publication of Second Part is under active contemplation.

Sri Nedunuri is the Founder cum Managing Trustee of "NADASUDHA TARANGINI" a Trust formed with the main objective of preserving and transmitting the traditional glory of classical Carnatic Music to the posterity for their prosperity.

Padmavibushan Sangeetha Kalanidhi
Dr.Semmangudi R. SRINIVASIER

Phone : 8277554
1, Llyods 1 Lane
MADRAS - 600 014

28/3/94

Dear Sri Krishnamurthy,

I have your letter dated 21st March and am happy to Note that you propose to publish worthy a book consisting of Annamacharya's Sankeerthan-ams with nctations set by you.

Please accept my hearty congratulations for the efforts you have put in and I have no doubt that the music fraternity will ever be grateful to you and be appreciative of the service you have rendered for the cause of music.I take this opportunity of wishing you all success.

Yours sincerely,

R. Srinivasier

SANGEETHA KALANIDHI
Dr.S. Pinakapani, M.D.
SRINIVASA NAGAR
KURNOOL - 518 004.

ఆశీస్సులు

శ్రీ శ్రీ, తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి భక్తాగ్రేసరులకు తలమానికమువంటివాడు శ్రీ అన్నమాచార్యులు. ఆయన భక్తి పారవశ్యము కట్లు తెగి ప్రవహించగా వెంకట రమణ స్వామిని స్తుతిస్తూ శతకములూ, వేలాది సంకీర్తనలు రచించాడు. సంగీత సాహిత్య విద్యలలో నిష్ణాతుడు. ఆయన రచించి రాగి రేకులలో భద్రపరచిన వేలాది సంకీర్తనలు విశేషంగా సాహిత్య ప్రధానంగా ఉన్నవి. వాటిని శ్రీ అన్నమాచార్యులు పాడిన సంగీత ధోరణి మనకు లభ్యము కాలేదు. నేటికాలపు సంగీత విద్యాంసులే అన్నమయ్య సంకీర్తనలకు తమ సంగీత రచన కల్పించి జోడించ వలసిన అవసరం వచ్చినది.

సాహిత్య ప్రధానములైన అన్నమయ్య సంకీర్తనలను సంగీత లోకములో ప్రచారము చేయవలెనంటే సంగీత శైలి సులభ సాధ్యముగా అందరికి అందుబాటులో ఉండాలి. 'సంగీత కళానిధి' 'సంగీత చూడామణి' బిరుదాంకితులు చిరంజీవి శ్రీ నేదునూరి కృష్ణమూర్తి అందరూ పాడుకునేటందుకు అందుబాటులోనున్న సంగీత శైలిలో స్వర పరచి సంగీత లోకాని కందజేస్తున్నాడు. ఇతడు అనుభవశాలి. "అలరులు కురియగ" అనే అన్నమయ్య పాటను శ్రీ కృష్ణమూర్తి పాడేటంత లోతైన శైలిలో స్వరపరిస్తే ఎందరో ఆ పాటల దరికి పోరు. శ్రీ అన్నమయ్య కీర్తనల ప్రచారమే ధ్యేయంగా పెట్టుకొన్న శ్రీ నేదునూరి వాటిని సులభ సాధ్యముగా స్వర పరచి ప్రచురించడం సమంజసముగా ఉన్నది. ఈ చిన్ని గ్రంధమునకు సర్వ జనాదరణ లభించి కృష్ణమూర్తి ఆశయము ఫలించుగాక.

శ్రీ పాద పినాకపాణి

15.5.94

సంకీర్తనల వరుస క్రమం

1.భావములోన (వాల్యూం - 3 - 561)

(రేకు - దేసాక్షి). శుద్ధ ధన్యాసి రాగం - ఆదితాళం

22వ మేళ జన్యం. మూ : స గ మ ప ని సఀ - సఀ ని ప మ గ స

ప. భావములోన బాహ్యమునందును । గోవిందగోవింద యని కొలువవో మనసా॥

1చ. హరి యవతారములే అఖిల దేవతలు। హరిలోనివే బ్రహ్మాండములు ।
హరి నామములే అన్ని మంత్రములు । హరి హరి హరి హరి హరి యనవో మనసా॥

2. విష్ణుని మహిమలే విహిత కర్మములు । విష్ణుని పొగడెడి వేదంబులు ।
విష్ణుడొక్కడే విశ్వాంతరాత్ముడు । విష్ణువు విష్ణువని వెదకవో మనసా॥

3. అచ్యుతుడితడే ఆదియు నంత్యము । అచ్యుతుడే అసురాంతకుడు ।
అచ్యుతుడు శ్రీ వేంకటాద్రి మీద నిదె । అచ్యుత అచ్యుత శరణనవో మనసా॥

ప) ; ని సా ని సా మ గ ప మ గ మ గ స | ; ని సా ప మా | పా నీ ప మ పా ||
భా • వ ము లో • • • • • • న | బా • హ్య ము | నం • దు • ను ||

; గ మా పా ప నీ సా సా సా | ; స గా ని సా | ని ప ని ప మ గ గ మ ||
గో • విం ద గో • విం ద | అ ని కొ లు | వ • • వో • • మ న ||

2) ప ని ని గ స ని పా మ గ మ ని ప మ ప మ గ స | ; ని సా ప మా | ప ని స ని ప మ పా ||
సా • భా • • వ ము లో • • • • • • • • న • | బా • హ్యము | నం • • • దు • ను ||

; గ మా ప నీ స గ మ గ స ని సా | ; స గా ని సా | ని ప ని ప మ గ గ మ || ప ని
గో • విం ద గో • • • విం • ద | అ ని కొ లు | వ • • వో • • మ న || సా • (భావము)

1 చ) ; గ మా మ మా మా, మ ప మ గా | ; గ మా ప గా | మ ని ప మ గ సా సా ||
హ రి య వ తా ర ము • లే | అ ఖి ల దే | • • • • వ త లు ||

; గ మా గా స ని స గ మ గ స ని ప | ; ని సా గ మా | పా ని సా ని పా ||
హ రి లో ని వే • • • • • • • • | బ్ర • హ్మాం • | డం • • బు లు ||

; గ మా పా స ని స ని పా, నీ | సా స గా ని సా | స స ని పా ని సా ||
హ రి నా మ ము • • • లే | • అ • న్ని మం | త్ర • • • ము లు ||

2) ; గ మా పా ని గ స ని పా, నీ | సా స గా ని సా | స ని స ని ని ప ని సా ||
హ రి నా ను ము . . . . లే | . అ . న్ని మం | త్ర . . . . . . ము లు ||

; స గా ని సా ; ప నీ మ పా | ; మ పా గ పా | మ గ సా గ మ ప ని || స గ
హ రి హ రి హ రి హ రి | హ రి య న | వో . . మ న సా . || . . (భావము)

2చ) ; , గా మ మా మా మా ప మ గా | ; గ మా ప గా | మ ని ప మ గ సా సా ||
వి ష్ణు ని మ హి మ . లే | వి హి త క | . . . . ర్మ ము లు ||

; గ మా గ సా ని స గ మ గ స ని ప | ; ని సా గ మా | పా ని సా ని పా ||
వి . ష్ణు ని . పా . గ . డె డి | వే . . . | దం . . బు లు ||

; , గా మ ప ని ని ప నీ సా ; | ; , సా గ ని స | స స ని పా ని పా ||
వి ష్ణు డొ . . . క్క డే | వి శ్వాం త | రా . . . త్ముడు ||

2 " | " | సానిస ని ని ప ని సా ||
" | " | రా . . . . . త్ముడు ||

; , సగని సా ; పనీ మపా । ; మపా మగపమ । గసా , గమపని ॥ సగ
వి • ష్ణు వు విష్ణువని । వెదక • వో • । • • మనసా • ॥ • • (భావము)

3చ) ; , గామ పా మామాపమగా । ; గమాప పా । మని ప మప మ మగగా సా ॥
అచ్యుతుడి తదే • • । ఆ • దియు । నం • • • • • త్య . . ము ॥

; గమాగ సా నిసగమగసనిప । ; నిసా గమా । పానిసానిపా ॥
అ • చ్యుతుదే • • • • • • • • • । అసురాం • । త • • కుడు ॥

; గమాపనీ గసనిపనీసా । ; సగాని సా । ససనిపానిసా ॥
అ • చ్యుతుడు • శ్రీ • వేంక । టా • ద్రిమీ । ద • • • నిదే ॥

2) ; " । " । సానిసనినిపనిసా ॥
" । " । ద • • • • • • నిదే ॥

; సగని సా ; పనీమపా । ; మపాగపా । మగసాగమపని ॥ సగ
అ • చ్యుత అ • చ్యుత । శరణన । వో • • మనసా • ॥ • • (భావము)

ళ ళ ళ

2.చేరి యశోదకు (వాల్యూం - 3 - 485)

(రేకు - శుద్ధ వసంతం)
28వ మేళ జన్యం.

మోహన రాగం - ఆదితాళం
మూ : స రి గ ప ద సీ - సీ ద ప గ రి స

ప. చేరి యశోదకు శిశువితడు । ధారుణి బ్రహ్మకు తండ్రియు నితడు ॥

1చ. సొలసి జూచినను సూర్యచంద్రులను । లలివెదజల్లెడు లక్షణుడు ॥
నిలిచిన నిలువున నిఖిల దేవతల । కలిగించు సురల గనివో యితడు ॥

2. మాటలాడినను మరియజాండములు । కోటులు వొడమెటి గుణరాశి ।
నీటగు నూర్పుల నిఖిల వేదములు । చాటువ నూరెటి సముద్రమితడు ॥

3. ముంగిట పొలసిన మోహన మాత్మల । పొంగించే ఘన పురుషుడు ।
సంగతి మావంటి శరణాగతులకు । అంగము శ్రీ వేంకటాధిపుడితడు ॥

ప. ; దసాదపా పగదపగపగరి। సధసరీగరిస। రీగా ; ; ॥
చే , రియశో . . . ద . కు । . . శివిత . । డు . . . ॥

; గపారి గాపా ; దసదప। గాగపాద సా । ససదపగరిగప ॥
ధా . రుణి బ్ర . హ్మ . కు . । . తం . డ్రి యు । ని . త . . . డు . ॥

2) దాదరిసదపా గాపగపాదస దపగరి। సధసరీగదా। దా, ప దపపగ గా, రి ॥
. చే . . రియ శో . . . . . . ద . కు . । . . శివిత । డు . . . . ॥

; గదప గరి గాపదస దపగపద। సరిగరిసదరి స। దసదపగరిగప ॥ దా
ధా . . రు . ణి బ్ర . . . హ్మ కు . । తం . . . డ్రి . యు . । ని . త . . . డు . ॥ . (చేరి ...)

1చ) ; రిగాసరీ/గాగా దపగా। ; గపాదపా। ; పగదపగా ॥
సాలసిజా . చిన . ను । . సూ . ర్యచం । . ద్రు . ల . ను ॥

, రిగపాగరిసా ; రిగరిససధ। ; సరీగరిస। రీగా ; ; ॥
. . లలివెదజ . ల్లె . డు . . . । . ల . క్షణు . । డు . . . ॥

; పదాగపాదాసాసాసా। ; సరీగరిససా। ; సదరిస దా ॥
నిలిచిన నిలువు న। . నిఖిలదే . . । . వ . త . ల ॥

, ప ద దా గ రీ సా రి స ద ప దా । ; గ పా ద సా । స స ద ప గ రి సా ॥
. . క లి గిం . చు సు . ర . ల । . గ ని వో . । యి . త . . . డు ॥

2) ; ప దా గ పా దా సా రి గ <u>రి స స ద</u> । ; స రీ గ ప <u>గ రి</u> । సా స ద రి స ద ప ॥
నిలిచిన నిలువు . న . . . । . నిఖిల . దే . । . వ . త . ల . ॥

దా ద దా గ రీ సా రి స ద ప దా । ప గ ద ప స ద గ రి । స స ద ప గ ప ద స ॥ రి గ
. క లి గిం చు సు . ర . ల । గ . ని . వో . . . । యి . త . డు . . . ॥ (చే రి)

2చ) ; రి గా స రీ గా గా ద ప గా । ; గ పా ద పా । ; ప గ ద ప గా ॥
మా . ట లా . డి న . ను । . మ రి య జాం । . డ . ము . లు ॥

, రి గ ద ప గ రీ సా సా రి గ <u>రి స స ద</u> । ; స రీ గ సా । రీ గా ; ; ॥
. . కో . . టులు వా డ మె టి . . . । . గు ణ రా . । శి . . . ॥

; ప దా గ పా దా సా సా సా । ; స రీ గ రి స । , ద రి స ద ప దా ॥
. నీ . ట గు నూ . ర్వు ల । . నిఖిల వే . । . ద . ము . లు ॥

; దా , గ రీ సా రి స ద ప దా । గ గ ప ద సా ద ప । ప గ ద ప గ రి సా ॥
. చా . టు వ నూ . . రె . టి । స ము . ద్ర । మి . త . డు . . ॥ (నీటుగు ... వేదములు)

2) ; దా , గ రీ స ద రి స ద ప దా । ప గ ద ప స ద గ రి । స స ద ప గ ప ద స ॥ రి గ
• చా • టు ప నూ • • రె • టి । స • ము • • • ద్ర । మీ త డు • • • ॥ • • (చేరి..)

3చ) ; రి గా స రీ గా గా ద ప గా । ; గ పా ద సా । ద పా గ ద ప గా ॥
ముం• గి ట పా ల సి • న । •మో • హ న । మా• • త్మ • ల ॥

, రి గ ద ప గ రీ సా ; రి గ రి స స ద । ; స రీ గ గా । పా ద ప ప గ గ గా రి ॥
• • పాం • • గిం • చే • ఘ • న • • • । • పు రు షు డు । • • • • • • • • • ॥

; ప దా గ పా ద సా సా , సా । ; స రి గా రి సా । స ద రి స ద ప దా ॥
సం. గ తి మా • వం.• టి । • శ • ర ణా । గ • తు • ల • కు ॥

2) ; ప దా గ పా ద సా స రి గ రి స స ద । ; స రి గా రి సా । స ద రి స ద ప దా ॥
సం• గ తి మా • వం • • టి • • • । • శ • ర ణా • । గ • తు • ల • కు ॥

; ద గా రి సా ద రి స ద పా దా । గ ప ద సా ద పా । ప గ ద ప గ రి సా ॥
అం • గ ము శ్రీ వేం • • క । టా • • • ధి పు । డి • త • డు • • ॥

2) ; ద గా రి సా ద రి స ద పా దా । ప గ ద ప స ద గ రి । స స ద ప గ ప ద స ॥ రి గ
• అం • గ ము శ్రీ • • వేం • క । టా • • • ధి పు • । డి • త • డు • • • ॥ • • (చేరి)

3. పలుకు తేనెల తల్లి (వాల్యూం - 4 - 74)

(రేకు - సాళంగనాట) అభేరి రాగం - ఝంపె తాళం

22వ మేళ జన్యం. మూ : స గ మ ప ని సఀ - సఀ ని ద ప మ గ రి స

ప. పలుకు తేనెల తల్లి పవళించెను । కలికి తనముల విభుని కలిసినది గాన ॥

1చ. నిగనిగని మోముపై నెరులు గెలకుల చెదర । పగలైన దాక చెలి పవళించెను ।
తెగని పరిణతులతో తెల్లవారిన దాక । జగదేక పతి మనసు జట్టిగొనె గాన ॥

2. కొంగు జారిన మెరుగు గుబ్బ లొలయగ తరుణి । బంగారు మేడపై పవళించెను ।
చెంగలువ కనుగొనల సింగారములు దొలక । అంగజగురునితోడ అలసినది గాన ॥

3. మురిపెంపు నటనతో ముత్యాల మలగుపై । పరవశంబున తరుణి పవళించెను।
తిరువేంకటాచలాధిపుని కౌగిట గలసి । అరవిరైనును చెమట నంటినదిగాన ॥

ప) ; ప నీ ద పా ; ‖ మ గ ప మ గ రి రీ సా ‖ ; ప నీ స గా రీ ‖ సా ; ; ; ; ‖
• ప లు కు తే • ‖ నె • ల • త • • ల్లి ‖ • ప వ ళిం • చె ‖ ను • • • • ‖

2) ; మ పా ని ని ద ద ప ‖ మ గ మ ద ప ప మ గ రి స రి ‖ ని స ప నీ సా , మ గ ‖ ప మ మ గ గ రి రీ సా ‖
• ప లు కు తే • • • ‖ నె • ల • • త • • • ల్లి • ‖ • • ప వ ళిం • చె • ‖ ను • • • • • • • • ‖

; స గా మ పా పా ‖ మ ని ప గా మా పా పా ‖ ; ప నీ స ని ద పా ‖ ద ద ప మ గ రి స రి ని స ‖
క లి కి త న ‖ ము • ల • వి భు ని ‖ • క ల సి న • ది ‖ గా • • • న • • • • ‖

3) గ మ – ప లు కు – ళిం చె ను ‖ ; స గా మ పా పా ‖ ప ని పా , నీ సా సా ‖
• • క లి కి త న ‖ ము • ల • వి భు ని ‖

; ని సా గ రీ సా ‖ స ని ద ప ప మ గ రి ని స ‖ గ మ
క ల సి న ది ‖ గా • • • న • • • • • • ‖ • • (పలుకు...)

1చ) ; గ రీ స ని సా సా ‖ సా గా మా పా ; ‖ ; ప గా మ పా పా ‖ ని ప మ గ గో మా పా పా ‖
ని గ ని • గ ని ‖ మో • ము పై • ‖ • నె రు లు గె ల ‖ కు • ల • • చె ద ర ‖

; గ మా ప సీ నీ ॥ ని ద దా ప మ పా పా ॥ ; మ పా మ గ గా , మా ॥ పా ; ; ; ; ॥
• ప గ లై • న ॥ దా • • క • చె లి ॥ • ప వ ళిం • • • చె ॥ ను • • • • ॥ నిగ..

2) ; గ మా ప ని స రి స నీ ॥ ని ద దా ప మ పా పా ॥ ; మ పా గా, మా ॥ పా ; గ మ ప స ని ద ॥
• ప గ లై • • • • న ॥ దా • • క • చె లి ॥• ప వ ళిం• చె ॥ ను • • • • • • • ॥

పా ప గా మ పా ని ప ॥ నీ సా సా సా ; ॥ ; , ప ని స స మ గ గ ॥ గ రి స ని నీ సా ; సా ॥
• తె గ ని ప రి • ॥ ణ తు ల తో • ॥ • • తె ల్లి వా • • • ॥ రి • న • • దా ; క ॥

; ప నీ సా, రీ ॥ రి ని రి సా ని ద పా పా ॥ ; , పా ని దా పా ॥ ద ద ప మ గ రి స రి ని స ॥ గ మ
జ గ దే క ॥ ప • తి • మ • న సు ॥ • • జ ట్టి గొ నె ॥ గా • • • న • • • • • ॥ • •(పలుకు)

2చ) ; గ రి నీ సా ; ॥ గా గా మా పా పా ॥ ; , గా మ పా పా ॥ మ ద ప గా మా పా పా ॥
• కొం గు జా ॥ రి న మె రు గు ॥ గు బ్బ లో ల ॥ య • • గ త రు ణి ॥

; గ మ పా సీ ని నీ నీ ॥ ని ద దా ప మ పా ; ॥ ; మ పా మ గ గా , మా ॥ పా ; ; ; ; ॥
• బం • గా • • • రు ॥ మే • • డ • పై • ॥ • ప వ ళిం • • • చె ॥ ను • • • • ॥

; గ మా ప పా ని ప ॥ ; ని సా స సా సా ॥ ; ప ని స మ గా గా ॥ గ రి స ని నీ సా సా సా ॥
చెం • గ లు వ • ॥ • క ను గొ న ల ॥ • సిం • గా • • ర ॥ ము • లు • • దొ ల క ॥

; , ప ని స సా రీ ॥ రి ని రి స ని ద పా పా ॥ ; ప నీ స ని ద పా ॥ ద ద ప మ గ రి స రి ని స ॥ గ మ
అం • గ జ గు ॥ రు • ని • తో • • డ ॥ • అ ల సి న • ది ॥ గా • • • న • • • • • • ॥ • • (పలుకు)

3చ) ; గ రీ స ని సా సా ॥ ; స గా మ పా ; ॥ ; గా మా పా పా ॥ ద ప గా మా పా ; ॥
ము రి పెం • • పు ॥ • న ట న తో • ॥ • ము త్యా • ల ॥ మ • ల గు పై • ॥

; గ మా ప పా స ని నీ ॥ ద ప దా ప మ పా పా ॥ ; మ పా మ గ గా , మా ॥ పా ; ; ; ; ॥
ప ర వ శం • • • ॥ బు • న త • రు ణి ॥ • ప వ ళిం • • • చె ॥ ను • • • • ॥

; గ మా పా, ని ప ॥ నీ సా సా సా ; ॥ ; ప నీ స స మ గ గ ॥ గ రి స ని నీ సా సా సా ॥
తి రు వేం క ॥ టా • చ లా • ॥ • ధి పు ని కొ • • • ॥ గి • ట • • క లి సి ॥

; ప నీ స సా గ రి ॥ రి ని రి స ని ద పా పా ॥ ; మ పా ని దా పా ॥ ద ద ప మ గ రి స రి ని స ॥ గ మ
అ ర వి రై • • ॥ ను • ను • చె • మ ట ॥ • నం • టి న ది ॥ గా • • • న • • • • • ॥ • • (పలుకు)

❦ ❦ ❦

4. జయజయ రామ (వాల్యూం - 9 - 11)

(రేకు - గుండ క్రియ). మణిరంగు రాగం - ఆదితాళం

22వ మేళ జన్యం. మూ : స రి మ ప ని సं - సं ని ప మ గ రి స

ప. జయజయ రామ సమర విజయరామ । భయహర నిజభక్త పారీణరామ ॥

చ. జలధి బంధించిన సౌమిత్రిరామ । సెలవిల్లు విరచిన సీతారామ ॥
అల సుగ్రీవు నేలిన అయోధ్య రామ । కలిగి యజ్ఞము గాచే కౌసల్య రామ ॥

2. అరి రావణాంతక ఆదిత్య కులరామ । గురుమౌనులను గాచే కోదండరామ ।
ధర నహల్యపాలిటి దశరథ రామ । హరురాణి నుతుల లోకాభిరామ ॥

3. అతి ప్రతాపముల మాయామృగాంతక రామ । సుత కుశలవ ప్రియ సుగుణరామ ।
వితత మహిమల శ్రీ వేంకటాద్రి రామ । మతిలోన బాయని మనువంశ రామ ॥

ప   ; ప పా మ గ రి స రి ప మ గ రి సా । ; ని సా రి సా । ని రీ స ని పా పా ॥
జ య జ • య రా • • • • • • మ । • స మ ర వి । జ య రా • • మ ॥

; ని సా రి రీ రి గా గ రి రీ రీ । రి మ పా నీ పా । మ ప ని ప మ గ రి స ॥ రి మ
భ య హ ర ని జ భ • • క్త । పా • రి • ణ । రా • • • మ • • • ॥ • • జయజయ...

2. ; ని సా రి రీ రి గా గ రి రీ రీ । రి మ ప ని స ని పా । మ ప ని ప మ గ రి స ॥ రి మ
భ య హ ర ని జ భ • • క్త । పా • రీ • • • ణ । రా • • • మ • • • ॥ • • జయ

3. ″ । రి మ ప ని సా , రి ని స । పా , ని మ ప మ గ రి స ॥ రి మ
″ । పా • రీ • • • ణ • । రా • • • • మ • • • ॥ • • జయ

4. ″ । రి మ ప ని స రి స ని స ని । ప ని ప మ ప మ గ రి గ స ॥ రి మ
″ । పా • రీ • • • • ణ • • । రా • • • • • మ • • • ॥ • • జయ

1చ. ; రి మ రి మ పా పా ; నీ మా । ; ప నీ పా ప । మా ; మ ని ప గా ॥
జ ల • ధి బం ధిం • చి న । • సౌ • మి త్రి । రా • మా • • • ॥

రీ రి మా ప ని మా , ప గా రీ స రి స ని । పా ని సా రీ స । రీ , గ రీ , గ రీ ; ।

• సె ల వి • ల్లు • వి ర చి • న • । • సీ • తా • । రా • • • మ • ।

; రి మ రి మ పా పా నీ ని మ పా । ; పా నీ ప మ । పా నీ సా ; ॥

అ ల • సు గ్రీ వు నే లి • న । • అ యో ధ్య • । రా • మ • ॥

; ప రీ స సా ని రీ స ని పా ప మ । ప ని స స ని పా ప మ । స ని ని ప మ గ రి స ॥ రి మ

క లి గి య జ్ఞ ము గా • • చే • । కౌ • • స • • ల్య • । రా • • • మ • • • ॥ • • జయ

2. ; రి మ రి మా ప పా ; నీ మా । ; ప నీ పా ప । మ ప ని ప మ గా రీ ॥

అ రి • రా వ ణాం త క । • ఆ • ది త్య । కు ల • రా • • మ ॥

; రి మా పా ని మా ప గా రీ స రి గ రి స । ని ప ని సా రీ స । రీ గా గ రి రీ ॥

గు రు మౌ • ను • అ ను గా • • చే • । • • కో • దం డ । రా • మ • • ॥

; రి మ రి మ పా పా నీ ని మ పా । ; ప నీ ప మా । పా నీ సా ; ॥

ధ ర • న హ ల్యా పా లి • టి । • ద శ ర థ । రా • మ • ॥

; ప రీ సా స నీ రి స ని ప ప మ । ప ని స రి స ని పా ప మ । స ని ని ప మ గ రి స ॥ రి మ
హ రు రా ణి ను తు . . . ల . । లో . . . కా . . భి . । రా . . . మ . . . ॥ . . జయ

3. ; రి మ రి మ పా ప ప పా ప ని మా । ; ప నీ ప పా । మా ; మ ని ప గా ॥
అ తి . ప్ర తా ప ము ల మా యా । మృ గాం త క । రా . మా . . . ॥

రీ రి మా ప ని మ ప గా రీ స గ రి స । ని ప ని సా రి సా ॥ రీ ప మ గా రీ ॥
. సు త కు . శ . ల వ ప్రి . య . । . . సు గు ణ . ॥ రా . . మ . ॥

; రి మ రి మ పా పా పా ప ని మా । ; పా ని పా మ । పా నీ సా ; ॥
వి త . త మ హి మ ల . శ్రీ । . వేం క టా ద్రి । రా . మ . ॥

; ప రీ సా స స ని రి స ని ప ప మ । ప ని స రి స ని పా ప మ । స ని ని ప మ గ రి స ॥ రి మ
మ తి లో స బా . . . . య ని . । మ . ను . వం . . శ . । రా . . . మ . . . ॥ . . జయ

5. ముద్దుగారే యశోద (వాల్యూం - 3 - 577)

(రేకు - సాళంగనాట రాగం) కురంజి రాగం - ఆదితాళం

29వ మేళ జన్యం. మూ : ని స రి గ మ ప ద - ద ప మ గ రి స ని

ప. ముద్దుగారే యశోద ముంగిటి ముత్యము వీడు । తిద్దరాని మహిమల దేవకీ సుతుడు ॥

1చ. అంత నింత గొల్లెతల అరచేతి మాణికము । పంతమాడే కంసునిపాలి వజ్రము ॥
కాంతుల మూడు లోకాల గరుడ పచ్చపూస । చెంతల మాలోనున్న చిన్నికృష్ణుడు ॥

2. రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము । మితి గోవర్ధనపు గోమేధికము ।
సతమై శంఖ చక్రాల సందుల వైడూర్యము । గతియై మమ్ముగాచే(టి) కమలాక్షుడు ॥

3. కాళింగుని తలలపై కప్పిన పుష్యరాగము ॥ ఏలేటి శ్రీ వెంకటాద్రి యింద్ర నీలము ।
పాలజల నిధిలోన పాయని దివ్య రత్నము । బాలుని వలె తిరిగీ పద్మనాభుడు ॥

ప. , గా గ గా ఃమ గ గ రి మ గ రి స సా। ; ని స రి గ రి సా । స ని రి స స ని నీ ॥
ము ద్దు గా ారే • య • శో • • • ద । ముం • గి టి • ము । త్యా • ము • వీ • డు ॥

, నీ స రీ రీ , రి గా గ రి గా। , మ ద ప ప ప మ గ। గ రి రి స స ని రీ ॥
తి ద్ద రా ని • మ హి మ • ల । • దే • వ కీ • • • । సు • తు • డు • • ॥ (ముద్దుగారే ...)

1చ. , రి మ గ రి స సా ని స రి గ రి స సా। ; ని స రీ గ రి సా। స ని రి స స ని నీ ॥
అం • త ని ం త గొ • ల్లె • త • ల । • అ ర చే • • తి । మా • ణి • క • ము ॥

; స ని స రీ రీ , రీ గ గ రి గా। , మ ద ప ప మ మ గ। గ రి మ గ రి స సా ; ॥
పం • త మా డే కం సు ని • • । పా • లి వ • జ్ర • । ము • • • • • • • ॥

, సా ప ప ఃమ మ గ మ రి గ మ పా పా। , రి గ రి గ మ ద ప। ప గ ప మ మ గ గా ॥
కాం తు ల • మూ • డు • లో • కా ల । • గ రు డ ప • చ్చ • । పూ • • • స • • ॥

, గా గ గా రి గ మ గ రి సా , సా। , నీ స రీ రి గ। స రీ , రి గ స రి ॥
చెం త ల మా • లో • • ను న్న । • చి న్ని కృ ష్ణ • । డు • • • • • • ॥

2. , గా గ గా రి గ మ గ రి సా , సా। , నీ స రీ గ ప మ। రీ ; రి గ స రి ॥
చెం త ల మా • లో • • ను న్న । • చి న్ని కృ ష్ణ • • । డు • • • • • ॥

3. , గా గ గా రి గ మ గ ప మ గ రీ రీ । , రి గ రి గా మ ద ప। మ గ ప మ గ రి స స ॥ రి
చెం త ల మా లో . . . . ను . న్న। చి . న్ని కృ ష్ణ . .। డు . . . . ॥ . (ముద్దు)

2చ. ; మ గ రి స స సా ని స రి గ రి స సా సా। , నీ స రీ గ రి సా। స ని రి స స ని నీ ॥
ర తి కే . . ళి రు . క్మి . ణి . . కి। రం గు మో . . వి। ప . గ . డ . ము ॥

; స స ని రీ , రీ రీ గ రి గా। ; మ ద ప ప ప మ గ। గ రి మ గ రి స సా ; ॥
మి తి . గో . వ ర్ధ న . పు। . గో . . మే . . । ధి . క . ము . . . ॥

; స ప ప మ మ గ మ రి గ మా పా ,। పా రి గ రి గ మ ద ప। ప గ ప మ మ గ గా ॥
స త మై . . . శం . ఖ చ క్రా . । ల సం . దు ల వై . . । దూ . . . ర్య . ము ॥

; స గ గా రి గ మ మ గ రి సా, సా। ; ని సా రీ గ । రీ ; రి గ స రి ॥
గ తి యై ను . మ్ము . . . గా . చే । . క మ లా క్షు । డు . . . . . ॥

2. ; గ గ గా రి గ మ మ గ రి సా , సా। ; ని సా రి గ ప మ। రీ ; రి గ స రి ॥
గ తి యై మ . మ్ము . . గా చే। . క మ లా . క్షు . । డు . . . . . ॥

3. ; గ గ గా రి గ మ గ ప మ గ రీ రీ | ; రి గ రి గ మ ద ప | మ గ ప మ గ రి స స ‖ రి
గ తి యై పు . మ్ము . . . గా . చే | . క మ . లా . క్షు . | డు . . . . ‖ . (ముద్దు)

3చ. ; మ గ రి స స స ని స రి గ రి స సా ; | ; సా రీ గ రి సా | స ని రి స స ని నీ ‖
కా . శిం . గు ని త ల ల . పై . . | గ ప్పి న . పు | వ్య . రా . గ . ము ‖

, స ని రీ రి రీ , రీ గ గ రి గా | , మ ద ప ప ప మ గ | గ రి మ గ రి స సా ; ‖
ఏ . లే టి శ్రీ . వేం క టా . ద్రి | . ఇం . ద్ర నీ . . . | ల . . . ము . . ‖

, సా ప ప ప మ గ మ రి గ మ పా పా | , రి గ రి గ మ ద ప | ప గ ప మ మ గ గా ‖
పా ల జ ల ని . ధి . . . లో న | . పా . య ని . ది . | వ్య . ర . త్న . ము ‖

, గా గ గా పు గ రి గ ప మ గ రి సా | , నీ స రీ రి గ | స రీ , రి గ స రి ‖
బా లు ని వ లె తి . రి . . . గీ | . ప ద్మ నా భు . | డు . . . . . ‖

2. , గా గ గా మ గ రి గ ప మ గ రి సా | , నీ స రి గ ప మ | రీ ; రి గ స రి ‖
బా లు ని పు లె తి . రి . . . గీ | . ప ద్మ నా భు . | డు . . . . . ‖

2. , గా గ గా మ గ మ గ ప మ గ రి రీ |, రి గ రి గా మ ద ప | మ గ ప మ గ రి స స ‖ రి
బా లు ని పు లె తి . రి . . . గీ |. ప . ద్మ నా భు . . | డు . . . . ‖ . (ముద్దు)

6. వెనకేదో ముందరేదో (వాల్యూం - 2 - 16)

(రేకు - ముఖారి). హుసేని రాగం - ఆది తాళం (త్రిశ్ర నడ)

22వ మేళ జన్యం. మూ : స రి గ మ ప ని ద ని సం - సం ని స ప ద మ ప మ గ రి స

ప. వెనకేదో ముందరేదో వెఱ్ఱినేను నా। మనసు మరులుదేర మందేదొకో ॥

1చ, చేరి మీదటి జన్మము సిరులకు నోమేగాని। యేరూపై పుట్టుదునో యెరుగనేను।
కోరి నిద్రించబరచుకొని నుద్యోగింతు గాని। సారెలేతునో లేవనో జాడ తెలియ నేను ॥

2 తెల్లవారినప్పుడెల్లా తెలిసితిననేగాని। కల్లయేదో నిజమేదో కాననేను।
వల్లె చూచి కామినుల వలపించేగాని। మొల్లమై నా మేను ముదిసిన దెరగ ॥

3. పాపాలు చేసి మరచి బ్రదుకు చున్నాడగాని। వైపుగ చిత్రగుప్తుడు వ్రాయు టెరగ।
యేపున శ్రీ వేంకటేశునెక్కడో వెదకే గాని। నా పాలి దైవమని నన్నుగాచుటెరగ ॥

❦ ❦ ❦

ప. రి రి రీ రీ రి గ మ ప ద ప | మ ప మ మ గ రి | సా ; ; ‖ (2. సం. ‖ ప మ గ రి గ స
వె న కే దో ముం • ద రే • దో | వె • ట్టి నే • • | ను • • ‖ (వెనకేదో‖ ను • • • నా •

స స స ప ప ప పా ని ద మా | పా స ని ద ప | ప మ గ రి గ స ‖
మ న సు మ రు లు దే • • ర | మం దే • దా • | కో • • • • • • ‖ (వెనకేదో)

1చ. సా స పా , ప ప ప ని ద మ | ప ద ని ప ద ప | మ ప మ గ రి స ‖
చే రి మీ ద టి జ • న్మ ము | సి రు ల కు • • | నో • మె గా • ని ‖

రి గ మా <u>ప ద</u> ప మ ప మ గ రి ని | స స స రి గ మ | రి గ స రీ , ‖
యే • రూ పై • • పు • ట్టు దు నో • | యె ర గ నే • • | ను • • • ‖

పా మ ప నీ దా ని స స స | రి మ గ రి సా | ని రి స ని ద ప ‖
కో రి ని • ద్రిం చ బ ర చు | కొ న ను • ద్యో | గిం • తు గా • ని ‖

పా స సా <u>రి స</u> <u>ని ద</u> పా మా మ | ప ద ని ప ద ప | మ ప మ గ రి స ‖ (2 సం ‖ ప స ని స ప ద)
సా రె లే తు నో • • లే వ | నో • జా • డ • | తె లి య నే • ను ‖ సా రె ‖ నో • జా • డ •) (వెనకేదో)

2 సా స పా ప పా ప ని ద మ | ప ద ని ప ద ప | మ ప మ గ రి స ‖
తె ల్ల వా రి న ప్పుడె • ల్ల | తె లి సి తి • • | న నే • గా • ని ‖

రిగమపదప పమగరినీ । సాసరిగమ । రిగసరీ, ॥
క · ల్ల యే·దానిజమే·దో । కానసే · · । ను · · · ॥

పామపని·దనిదని ససా । రిమగ రిసా । నిరిసనిదప ॥
వల్లచూ·చికా·మినుల । వలపిం·చే । గా··ని·· ॥

పా పస రిస నిద పామామ । ప దనిపదప । మపమగరిస ॥
మొల్లమై ·· నా· · మే ను । ముదిసినదెర । గ · · · · · ॥ వల్లి చూచి .....

2. పా ప స రిస నిద పామామ । ప సనిసపద । మపమగరిస ॥
మొల్లమై ·· నా· · మే ను । ముదిసినదెర । గ · · · · · ॥ (వెనకేదో ....)

3చ. సాసాసా పాపనిదమ । ప ద ని పదప । మ పమగరిస ॥
పాపాలు చేసిమరచి । బదు కుచు · · । న్నా · డగా · ని ॥

రిగమ పదప పమగరిరి ని । సా స రి గమ । రిగసరీ, ॥
వై · పు గని· త్ర· గు ప్పుడు । వ్రా యు టెర · । గ · · · · ॥

పా ప మ ప ని దానిసాస । రి గ రి సా, । నిరిసనిదప ॥
యేపున శ్రీ · వేంకటేశు । నె · క్కడో· । వెదకెగా·ని ॥

పాసారిస ని దపమమా । పదని పదప । మపమగరిస ॥
నాపాలి · దై · వము ని । న·న్ను గా·చు । టెర· గ · · ॥ (వెనకేదో...)

7. పలుమరు వుట్ల పండుగను (వాల్యూం - 12- 57)

(రేకు - ముఖారి).
20వ మేళ జన్యం.

ముఖారి రాగం - ఆదితాళం
మూ : స రి మ ప ని ద స - స ని ద ప మ గ రి స

ప. పలుమరు వుట్ల పండుగను । చిలుకు చిడుక్కని చిందగను ॥

1చ. ఊళ్ళ వీధుల వుట్ల కృష్ణుడు । తాళ్ళ తెగిపడ తన్నగను ।
పెళ్ళు కరిల్లఁ పెరిల్లు చిరిల్లని । పెళ్ళుగ మ్రోసె పెనురవము ॥

2చ. బంగరు బిందెల పాలు పెరుగులు । ముంగిట నెగయుచు మోదగను ।
కంగు కళింగు కరింగు ఖణింగని । రంగు మీరు పెను రవములై ॥

3. నిగ్గగ వేంకట నిలయుడుట్టి పా। లగ్గలిక పగుల అడువగను ।
బగ్గ బగిల్లని పరమామృతములు । గుగ్గిలి పదనుగ గురియగను ॥

ప. రిమ ప పపాదప ప మగరిసా ; । సస రి రిపమగ రి । రి సనిధసా ; ॥
పలుమరువుట్ల • పం • డుగను । చిలుకుచిడు • క్కని । చిం • దగను ॥

2. రిమ ప ద సనిదపప మగరిసా ; । సస రి రిపమగ రి । రి సనిధసా ; ॥
పలుమరు వు • ట్ల • పం • డుగను • । చిలుకుచిడు • క్కని । చిం • దగను • ॥

1చ. రీ మపాపదప మా <u>పమ</u>గా రి సా । సా రి పమగరీ । రిసని ధసా ; ॥
ఊళ్ళవీధుల • వు ట్లు • కృష్ణుడు । తాళ్ళుతెగిపడ । త • న్నగను ॥

రీ మ పనీద మపనిద దసాసస । దరిరి స స నిదప । మపదపమ గరిస ॥
పెళ్ళుకరిల్లుపెరి • ల్లుచిరి ల్లని । పె • ళ్ళుగమ్రో • సె • । పెనురవము • • • ॥ (పలు.)

2. రీ మపపా ద ప మ పమ గరి రి సా । సా రిరిపమగ రి । రి సనిధసా ; ॥
బంగరుబిందెల పా • లుపెరుగులు । ముంగిటనెగయుచు । మో • దగను •॥

రీ మ ప సీ ద మ ప ని ద ద సా స స। ద గ రి స రి ని ద ప ।మ ప ద ప మ గ రి స॥
కం గు క ళిం గు క రిం ॰ గు ఖ ణిం గ ని। రం ॰ గు మీ ॰ రు పె ను।॰ ర వ ము ॰ లై ॰ ॰ ॰॥ (పలు)

3. రీ మ ప పా ద ప మ ప మ గా రి సా। సా రి ప మ గ రి రి। రి స ని ధ సా ;॥
ని గ్గ గ వేం క ట ని ల యు డు ట్టి పా। అ గ్గ లి క ప గు ల। అ డు వ గ ను ॥

రీ మ ప నీ ద మ ప ప ని ద స స స స।దా రి స రి ని ద ప।మ ప ద ప మ గ రి స॥
బ గ్గ బ గి ల్ల ని ప ర మా ॰ మృ త ము లు। గు గ్గి లి ప ద ను గ॥ గు రి య గ ను ॰ ॰ ॰॥ (పలు)

8వ మేళ కర్త మూ : స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స

ప. విరహపు రాజదె విడిదికి రాగా । సిరుల జేసెనిదె సింగారములు ॥

1చ. నెలత నుదుటిపై నీలపు కురులనె । తొలుతనె గట్టెను తోరణము ।
మొలక చెమఁటలనె ముత్యపు ముగ్గులు । అలరిచె మదనుం డదె చెలిమేన ॥

2చ. దట్టముగ చిఁతా లతనే వడి । బెట్టె చప్పరము పెనగొనగా ।
పట్టిన మై తావులు పరిమళములు । కట్టించెను చెంగట వలరాజు ॥

3. విందగు వేంకట విభుని ప్రేమచే । పొందగఁ బెట్టెను బోనాలు ।
ఇందు వదనకుఁ ఇందిరా విభుని । కందుదేర నలుకలు చవిజేసె ॥

❦ ❦ ❦

ప. ; ద నీ ద మా మ గ ప మ గ రి సా | , స రీ గ మా | మ ద ద ప దా ; ||
విరహపు రా . . . . జ దె | . వి డి ది కి | రా . . . గా . ||

; గ మా ద ద ని ద మ దా ద ని సా | ; స రి ని ద మ ద | మ గ రి స రి ని స రి ||
సి రు ల జే . . . సె ని . దె | సిం . . గా . . | ర . ము . . . లు . ||

2. గ మ ద నీ ద మా మ గ ప మ గ రి సా | ; స రీ గ మా | మ ద ని స ని ద ధా ; ||
. . విరహపు రా . . . . జ దె | . వి డి ది కి | రా . . . గా . . ||

; గ మా ద ద ని స ని ద మ ద ని సా | ; ద గా రి స ని | ద నీ ద ప మ గ రి || గమ
సి రు ల జే . . . సె . ని . దె | . సిం . గా . . | ర . ము . . లు . || . . (విరహపు)

1చ. ; స నీ ద మా గా రీ సా ; | ; స రీ గ మా | ప ద ప ప గ మా మా ||
నె ల త ను దు టి పై . | నీ .ల పు | కు . . రు . ల నె ||

; గ మా ద గా ద ని స ని ద ని ద ద | మా ద మా ద నీ | సా ; ; ; ||
తొ లు త సె గ . . . ట్టె . ను . | . తో . ర ణ | ము . . . ||

; ద నీ ద మా దా నీ సా సా | ; , రీ ని రీ | రి గ మ గ రీ సా ||
మొ ల క చే మ ట ల నే | ము త్యపు | ము . . . గ్గు లు ||

; దనీసపరిసనిదపదనిసా। ; నిరీసనిదప।మగదపమగ రిస॥
అలరిచె·మ·ద·నుం··।. డదెచె·లి·।మే······ న·॥

2. ; ద నీ ద మా దా నీ సా రి స। నీ, రీ ని రీ । రి గ మా ప మ గ రి సా॥
మొ ల క చె మ ట ల నే·। , ము త్య పు।ము · · · · గ్గ లు॥

; దనీసరీ ; మ దా ని సా। ; గమా దనీ। రినిదమగరి సరి॥గమ
అలరిచె ·ముదనుం ·। డదె చెలి। మే. · · · · · న ·॥ · · (విరహపు)

2. ; సనీ దమా మగపమగరిసా। ; సరీ గమా।దపాగమా మా॥
దట్టముగ చిం. · · · · · తా। ·అతనే ·। · · · వ డి॥

; గమా దణా దనిసనిదనిదద।మా దమా దనీ ।సా ; ; ; ॥
బె · ట్టిచ ప్పు·ర ·ము. · ·। · పెన గొ న।గా· · · ॥

; దనీదమా దా, ని సా సా। ; రిరీనిరీ ।రిగమగరీసా॥
పట్టినమై తా· ·వులు। పరిమళ।ము. · · ·లు ॥

; దనీసా రిసనిదపదనిసరి। సరినిరీసనిదప। మగపమగరిసరి॥గమ
క · ట్టిం·చె ·ను·చెం· · ·। · ·గటవ· ల·। రా· · · · ·జా ·॥ · ·(విర హపు)

3. ; స నీ ద మా మ గ ప మ గ రి సా । ; స రీ గ మా । ద పా గ మా మా ॥

విం • ద గు వేం • • • • క టు । • వి భు ని • । ప్రే • • మ చే ॥

; గ మా ద గా ద ని స ని ద ని ద ద । మా ద మా ద నీ । సా ; ; ; ॥

పొం ద గ బె • • • ట్టె • ను • । • బో • నా • । లు • • • ॥

; ద నీ ద మా దా నీ సా ; । ; రి రీ ని రీ । రి గ మ గ రీ సా ॥

ఇం • దు వ ద న కి • । • ఇం ది రా • । వి • భు • • ని ॥

; , ద ని స స రి స ని ద ప ద ని సా । ; ని రీ స ని ద ప । మ గ ప మ గ రి సా ॥

కం • దు వే • • • ర • న • లు । • క లు చ • వి • । జే • • • • • సె ॥

2. ; ద నీ ద మా దా నీ సా ; । ; రి రీ ని రీ । రి గ మా ప మ గ రి సా ॥

ఇం • దు వ ద న కి । ఇం ది రా । వి • భు • • • • • ని ॥

; , ద ని స స రి స ని ద ప ద ని స రి । గా రి నీ ద మ ద । మ గ రి స రి ని స రి ॥ గ మ

కం దు వే • • • ర • న • లు • । • • క లు చ వి • । జే • • • • • సె • ॥ • • (విరహపు)

9. ఒకపరి కొకపరి (వాల్యూం - 23 - 485)

(రేకు - శ్రీరాగం) ఖరహర ప్రియ రాగం - ఆదితాళం

22వ మేళ కర్త మూ : స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స

ప. ఒకపరి కొకపరి కొయ్యారమై । మొకమున కళలెల్ల మొలసినట్లుండె ॥

చ. జగదేక పతిమేన చల్లిన కర్పూర ధూళి । జిగిగొని నలువంక చిందగాను ।
మొగి చంద్రముఖి నురమున నిలిపె గాన । పొగరు వెన్నెల దిగబోసినట్లుండె ॥

2. పొరిమెరుగు చెక్కుల పూసిన తట్టు పునుగు । కరగి యిరుదెసల కారగాను ।
కరిగమన విభుడు గనుక మోహ మదము । తొరిగి సామజ సిరి తొలకి నట్టుండె ॥

3. మెరయ శ్రీ వెంకటేశు మేన సింగారముగాను । తరచైన సొమ్ములు ధరియించగా ।
మెరుగు బోడి అలమేలు మంగయు తాను । మెరుపు మేఘము గూడి మెరసినట్టుండె ॥

❦ ❦ ❦

ప. ; ద నీ ద పా మ గ ప మ గ రి గ స । రి గా మా, మా । పా ; ; ; ॥
ఒ క ప రి కొ · క · ప · రి · । కొ · య్యా ర । మై . . . ॥

2. ; " । గా , నీ , దా । పా ; ; ; ॥
" । కొ · య్యా ర । మై · · · ॥

3. " । రి గ మ ప ద నీ ద । పా ; ; ; ॥
" । కొ · య్యా . . ర । మై . . . ॥

; ద నీ ప దా ని సా సా , సా । ద స ని ని ద ప మా । గా రీ గ మ పా ॥
మొ క ము న క ళ లె · ల్ల । మొ ల · చి · · న । ట్లుం డె · · ॥ ఒకపరి ....

2. ; ద నీ ప దా గ రీ సా , సా । ద స ని ని ద ప మా । ద ప మ గ రి స రి గ ॥ మ ప
మొ క ము స క ళ లె ల్ల । మొ ల · చి . . న । ట్లుం . . . . డె · ॥ . . ఒకపరి ....

1చ. ని దా ప మ మా , మా గ మా మ గ గా , రీ । రి గా మ మా మా । పా , ప పా పా ॥
జ గ దే . . క ప తి మే . . న । జ . ల్లి న క । ర్యా ర ధూ ళి ॥

